# గరాటు

## 1

యేమిటి చేస్తున్నావు? అనడిగింది నవనీతం నవనీతం హోమ్ సైన్సెతో బియస్సీ పాసైంది, రిసెర్చ్ చేస్తూ రకరకాల వంటకాలు సేకరిస్తూ ఘుమఘుమలు అనే వీడియోఫిల్మ్ తీసి దూర దర్శనిమీద ప్రదర్శిస్తుంది.

కూచో నవనీతం వీలుచిక్కిందీ? యెప్పుడూ టూర్ చేస్తూ నేవుంటావు. యెదోకొత్త వంటకం చేసి చూసి ప్రొసీజర్ కొలతలూ రాసి దాని పబ్లిసిటీ కోసంతిరుగుతావు పేముకుర్చీ తెచ్చివేసింది పద్మని ముందున్నపల్లమీద డ్రింకూ రెండు బోండాలప్లేటూ వుంచింది,

నవనీతాన్ని చూస్తూ అన్నది నేనా? నువ్వు వంటరిసెర్చ్ చేస్తుంటే, కుకీస్ చేసి చూపుతుంటే నేనుమనుషుల తత్త్వం అంటే బేసికల్లీ వాటార్‌దే అని కనిబెడుతూ వుంటాను కొంత మంది తత్త్వాన్ని కెమిస్ట్రీ అంటారు, సైకాలజీ పరిశీలించి, కొన్ని సంఘటనలు సేకరించి, కెమికలున్న ద్రావకాలుకలిపి వడగట్టిచూస్తాను సీసాలోకిదిగింది స్వభావం అయితే గరాటులో మిగిలింది అసలు స్వభావం అంటాను. అది వదలదు పుడకల తోనేపోతుంది అలాకొన్ని బేసిక్‌గుణాలు కనిబెట్టేప్పటికి, తక్కిన వారిని సులభమైనై సైన్స్ పత్రిక ఒకటున్నది అందులోనే కనుగొన్నవి ఉన్నాయి. ఒకామె యిద్దరం కలిసి పేరంటానికి వెళ్దాము కారు తీసుకురా? అని తీరా తెచ్చాక తాను రాలేననీ యెనిమాతీసుకుని నీరసించాననీ చెప్పి ఆశాభంగంచెసి సంతోషించింది, అలా కొంతమందిబేసిక్ గుణం చివరలో కాన్సిల్ చేసి నిరాశపరచటం అనితేల్చాడు. అన్నది పెద్దపరిశోధనే చేస్తున్నావు యేమేమికెమికల్సు కలిపిద్రవం తయారుచేయాలో

నువేకనిబెట్టావా? అనడుగుతూ నవనీతం బోండాతుంచి తిన సాగింది.

నేనేకనిబెట్టా అన్నది పద్మిని గర్వంగా కాంక్రీట్ మిశ్ర మం, ప్లాస్టర్ మిశ్రమం టింక్చర్ కార్డిహమ్‌కో, సోడా బైకార్బ్ కాచిచల్లార్చిననీళ్లు కలిపితే మందు అగును అలాగా వుగ్గు మిశ్రమంలాగా అని నవ్వింది.

నవనీతమూ నవ్వింది బలే ఇంటరెస్టింగా వున్నాది వుగ్గు ఔషధమూ మిశ్రమమూ గూడానా? యాలా? నావూహాకంద లేదు అని డ్రింక్ అందుకున్నది

తమాషాగా అడుగుతున్నావు ఆముదము చన్నుబాల చుక్కలు కలిపితే వుగ్గు వుగ్గుమింగి పాపాయి పాలు తాగుతాడు బంక్ వద్దచిన్నకొలతతో క్యూరాయిల్‌పోశాక గాప్పోస్తాడు కుర్రాడు అవిరెండూ మిశ్రమమై ఆటోచక్కగా పోతుంది అలాగేపాపాయీ యెదుగుతాడు నీరు యెలిమెంట్‌కాదన్నాడో శాస్త్రజ్ఞుడు ప్రాణవాయువు మంచు వేడిగాలీ కలిసి మంచి నీరుగా మారును అన్నాడుట అదీ మిశ్రమమే నవనీతం నవ్వు తూనే వున్నది డ్రింక్ పూచేస్తున్నది. వువమానం బాగున్నది చిన్ని ప్రయోగము గరాటులో మిగిలినదీ చెవ్వు రెండోబోండా తుంపుతున్నాది.

పద్మిని యెత్తుపీటమీద కూచున్నది పక్కనే బల్లమీదపెద్ద సీసా దానిపై గరాటూ వున్నాయి.

ఒకామెను గురించి, చాలా పోగుచేసి తెచ్చి నేను తయారు చేసిన ద్రవంలో కలిపి, సీసామీదున్న గరాటులో

చోశా అనేకసంఘటనలూ యెప్పుడు శృతిమించున్నదీ యెందు కనీ నార్మల్‌గా యెప్పుడుంటుందీ, సీసాలోకిడిగిన ద్రవం జిడ్డుతో కలిసి మిలమిలలాడుతూ కనపించింది తర్వాతగరాటులో చూశా అదిబేసిక్ గుణం అని అగింది.

అంటే యేమిటి? సరిగా చెప్ప నాకర్థంకాలేదు సీసాలోని ద్రవం మొత్తం లైప్ గరాటులోది బేసిక్ స్వభావం నీ వాబేధం లేకుండా. తరతమ భేదం లేకుండా, యితరులదగ్గర డబ్బుకంట బండగానే ఖర్చుచేయిస్తుంది లేదా నేర్పుగా మొత్తంలాగే స్తుంది చాలా పద్ధతులు కరతలామలకం కొడుకయేదీ, కూతుర యేదీ, అల్లుడయేదీ, ఫ్రెండ్ అయేదీ, భక్తులయేదీ అదే అప్లై చేస్తుంది. అస్వభావానికి సైడెఫెక్టగూడా వున్నది అది యెవ రిల్లైనా ఆక్రమించటం ఇల్లురిపేర్చుకనీ, ఇంటిపన్ను కట్టాలని చెప్తూడబ్బు గుంజటం అద్దెతెచ్చి చేతులో పోస్తున్నాగా అం టుంది అల్లుడే అన్నాడు యేదోమిష పెట్టి డబ్బులాగేస్తూనే వుంటుంది ఆమె పెళ్ళాకగానీ ఆమెచేసినటిక్ తెలియదు, గద్దపై కెగిరిన కొద్దీ, నేలమీద తనక్కావాల్సిన ఆహారం బాగా కన బడుతుందిట గభీమని దిగి కోడిపిల్లనో పామునో తన్నుకు పోతుందిట అదే సామెత అయింది గద్దలాగా వచ్చి తన్నుకు పోతుంది అలాగా యీస్త్రీ సంచారం చేస్తూ గమనిస్తు యెక్కడ డబ్బు పేరుకుంటున్నదీ, యెక్కడరాల్తుందీ. యెవరిదగ్గర గుంజవచ్చు, యెవరిని దబాయించి లాగేయచ్చు అని తెలుసు కుని, నిర్దాక్షిణ్యకార్యక్రమానికి పూనుకుంటుంది. ఒక్కోసారి చాలా ఆహారం దొరుకుతుందని తెలియగానే ఓ అసిస్టెంటుని యెంగేజ్ చేసి కొన్నిచోట్ల కలెక్టచేసుకురమ్మని తోలుతుంది అసిస్టెంటు

కథా నిలయం
శ్రీకాకుళం



సంజలేని చోట్లకి తాను వెళ్లిగుంజితెచ్చేస్తుంది. యెట్లాగుంజు తుందిటా డ్రింక్ మింగుతూ అడిగింది నవనీతం,

వృద్ధాప్యపు పింఛనీ యిస్తున్నారనీ, ఫ్రీడమ్ ఫైటరని గానీ ఫైటర్ భార్య అనిగానీ, తల్లిపోషణకని కొంతయివ్వాలనీ, రూల్సూ ధర్మమూ చూపుతుంది సమయానికి చేతులో లేదంటేనో? సందేహం వెలిబుచ్చింది నవనీతం తాగకుండా చూస్తున్నాడి,

బాంక్‌లో వున్నదిగా డ్రాచేసి తెచ్చిచ్చి నన్ను పంపేయ్ లేద ప్రక్కవారినడిగి చేబదులు తెచ్చినా చేతబెట్టుపోతాను నీవిచ్చేముష్టికి పడిగాపులు పడివుండాలా? అని నిష్ఠురమాడు తుంది దెప్పుతుంది క్రిందటిసారి తాము అన్నపాడు మాటలన్నీ గుర్తుచేసుకోదు కనక గరాటులోమిగిలిందె బేసిక్‌గుణం అని నవ్వింది పద్మిని

ఇంటరెస్టింగా వున్నాది గరాటు పద్ధతి మగవాడి మీద చేయవూ? పాటిస్త్రీని అవమానించిననుకోరూ? డ్రింక్ అయిపో వచ్చింది,

నాకు పక్షపాతంలేదు పరిశోధన అనేది అన్ని స్పెసి మన్స్ మీదా చేస్తాను ఒకసైద్య శిఖామణిపున్నాడు వింతగా తోచాడునాకు బేసికల్లీ నాటీజ్ హి అని, డేటా కలెక్టుచేసి తెచ్చి కెమికల్సు కలిసిన ద్రావకంలో పోసిగరిటిలో పోస్తుసీసా పంక చూశాను కలర్‌ఫులైఫ్ చిత్రంగా యెన్ని రంగులు! చూశావా నాలైఫ్ యెంతబావున్నదో అని నవ్వుతున్నట్టితోచింది అలా మెరిసింది సీసాలోని ద్రవం.

గరాటులో చూస్తే ఏఁం తెలిసింది? అనడిగింది నవనీతానికి కుతూహలం పెరిగింది.

వైద్యమేమో ఖచ్చితంగా చేస్తాడు అందులో మోసమేమీ వుండదు బిల్లివ్వడు వాళ్ళు యివ్వగలిగింది అప్పుడే యిచ్చేస్తే సరే యెంతివ్వమన్నారూ, యెంతివ్వాలీ అనడిగితే. ఆపేషంట్ పరవతీ, సత్తా గ్రహించి తర్వాతిద్దురుగానిలెండి. అని పంపేస్తాడు వాడి చేత విలువైన పనిచేయిస్తాడు అదేఫీజు అవసరానికి కారోయేదో వాడుకుంటాడు పూరికేవైద్యంచేయడు సుమా యేదోలాగుతాడు అదితల్లయేదీ తండ్రి అయేదీ అంతే స్వార్థ కారుడు తల్లియిచ్చిన బంగారంలోగూడా కొంచెంతీసిదాచుకుని మిగిలిన దానిలో రాగిగలిపి నగవేస్తాడట దర్జీగూడా స్వంత మనుషులిచ్చిన గుడ్డలో గూడా కొంచెం కత్తిరించి తీసి దాచుకుని మిగిలినదాని సరిపెడతాడట అదిబేసిక్ గుణం.

ఈశిఖామణి ఒకమెకు యెవరూ కుదర్చలేక పోయిన రక్తలేమిని కుదిర్చాడు డబ్బు తీసుకోలేదు. పెదమినుములు మానెడు. మినప సున్నివుండలు నేతితో వండిన అరిశలు తీసుకున్నాడు పాప మాయిల్లాలు, మానాయనే! అంటూ తాను రెక్కలుముక్కలు చేసి పెట్టుకున్న అప్పడాలూ వడియాలూ గూడా ముట్టజెప్పింది, ఆమెయిచ్చిన స్వీట్ చాలా రుచి, చాలారోజులు నిలవవుంటాయి.

అలాగే మేనమామరోగమూ కుదిర్చి, పెద్దపెనం అట్లకాడా బూర్లెమూకుడూ తీసుకున్నాడు మేనమామ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ డెరెకరు.

నవనీతం పెద్దగా నవ్వేసిసా అవతలుంచి వచ్చింది. నేను గూడా కన్సల్టు చేయాలా శిఖామణిని అన్నది హెల్త్ ప్రొబ్లమ్ సాల్వ్ చేయమనాలి.

కూచో నవనీతం సాంతంవినలేదు శిఖామణిని నొప్పించావంటే. తానిచ్చిన దిచ్చేయమంటాడు, ఆరోగ్యంగానే కనబడుతున్నావే జాగర్త ఆవైద్య శిఖామణి దొంగరోగాలు గూడా గుర్తించి క్యూర్ చేసి బిడియం లేకుండా కిసెస్ గూడాలాగుతాడు ఫీజుకింద అదేగరాటులో కనిపించింది. అన్నది పద్మిని నవనీతం చెయ్యిపట్టుకునాడిస్తు, నీహెవీ మేకప్ నవ్వూ' ఆనవ్వూ కులుకూ అన్నది.

ఇంకానయం ఇంకానయం అని నవనీతం. విరగబడి నవ్వింది,

ఆవైద్యశిఖామణి నిజమైన జబ్బున్నదా నటిస్తున్నదా అనేదిగూడా కని పెట్టేస్తాడు ఆర్కిమిడీస్ చూడూ రాజుగారి కిరీటంలో యెంత కల్తీవున్నదీకని పెట్టి ఎక్సైటై పోయి యురేకా యురేకా అంటూ నీళ్ళతొట్టిలోంచి దూకి పరుగెత్తాడుట రాజుగారి భవనానికి ఈవైద్య శాస్త్రజ్ఞుడూ అంతే అన్నది.

నవనీతంపద్మిని వీపుమీదచరిచి నవ్వుతూ వెళ్ళిపోయింది

][•][